తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
23 సెప్టెంబర్ 2025
పేజీలు : 12





## పామాయిల్ కర్మాగారంతో..
# రైతుల జీవితాల్లో.. గుణాత్మకమైన మార్పు

- సిద్దిపేటకు పామాయిల్ ఫ్యాక్టరీ రావడం ఒక భావోద్వేగం
- ఈ ఫ్యాక్టరీ రావడానికి కష్టపడింది బీఆర్ఎస్
- విత్తనం నాటింది బీ ఆర్ ఎస్.ఆ పండ్లను తినడానికి బయలుదేరింది కాంగ్రెస్.
- కాళేశ్వరం ప్రాజెక్టుతో తేమ శాతం పెరిగి పామాయిల్ సాగుకు అనుకూలం
- మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుంది
- ప్రతి జిల్లాకు పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

**నంగునూరు, సెప్టెంబరు 22 (జనం సాక్షి)** వేలాదిమంది రైతుల జీవితంలో ఆయిల్‌పామ్ కర్మాగారం గుణాత్మకమైన మార్పు తీసుకువచ్చి, దశ దిశను మారుస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామాయిల్ కర్మాగారం ట్రయల్ రన్ విజయవంతమైన నేపథ్యంలో సోమవారం కర్మాగారాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఎమ్మెల్యే లు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, వంటేరు ప్రతాపరెడ్డి, ఇతర బీ ఆర్ ఎస్ పార్టీ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ పామ్ ఆయిల్ కర్మాగారం కల సాకారం కావడం గొప్ప విజయమని అన్నారు. ఈ ప్లాంట్ సాకారం కావడం ఆనందంగా ఉందన్నారు. అందరి దృష్టిలో ఇది కర్మాగారం అయితే ఈ ప్రాంత రైతుల దృష్టిలో ఇది ఒక భావోద్వేగమని చెప్పారు. తాను 2004లో కొత్తగా ఎమ్మెల్యే అయినప్పుడు నా పక్క పొలం రైతు బోరు వేస్తున్నాడు,దీన్ని ఆపాలని కోరుతూ ఒక రైతు నంగునూరు నర్మెట నుండి ఒక ఫోన్ చేశాడని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో ఈ ప్రాంతము కరువు ప్రాంతంగా ఉండేదని చెప్పారు. కరువు ప్రాంతాలుగా ప్రకటించిన చోట తహశీల్దార్ అనుమతి తీసుకొని బోర్ వేయాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా బోర్ వేస్తే కలెక్టర్ కు ఫిర్యాదు చేసి నిలిపి వేయించిన రోజులు ఉండేవన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన సాగునీటి మిగతా 8లో..

# నెలాఖరు లోపు భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలి స్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాహుల్ రాజ్ , డిఎంఒ జోజి ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, జైచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా చేర్యాల-కడవేర్గు రోడ్డు

- భారీ వర్షాలకు కోతలకు గురైన వైనం
- ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారి
- పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు
- అధికారుల తీరుపై ప్రయాణికుల ఆగ్రహం



**చేర్యాల సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కడవేర్గు-చేర్యాల రోడ్డు కోతలకు గురై ప్రయాణికులకు ప్రాణనష్టం ప్రమాదం జరిగే అవకాశంగా మారింది. ఈ రహదారి వెంట నిత్యం దాదాపు 10 గ్రామా ల ప్రజల ప్రయాణాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఎన్నో రోజులుగా రోడ్డు మరమ్మత్తు కోసం అధికారులకు అర్జీలు పెట్టుకుంటున్న కనికరించే వారే లేక ధానేకులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయవలసి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి ప్రయా ణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తా త్కాలిక మరమ్మతులు అయిన చేపట్టి రోడ్డును సరిచేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# కుక్కల దాడిలో 12 గొర్రెల మృతి

**తూప్రాన్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** తూప్రాన్ మున్సిపల్ పరిధి తాతపాపన్ పల్లి లో బండ్ల గణేష్ గొర్రెల దొడ్డిలో శనివారం అర్ధరాత్రి గొర్లపై కుక్కలు దాడి చేయగా 12 గొర్రెలు మృతి చెందాయి. నాలుగు గొర్రెలు తీవ్ర గాయాలు కాగా వాటి చికిత్స నిమిత్తం పశువుల దావకానకు తరలించారు. అయితే గత సంవత్సరం నుండి పట్టణ పరిధిలో పలు వీధుల్లో కుక్కలు భారీగా మోహరించి చిన్నారులపై ఎలా పడితే అలా దాడి చేస్తూ గాయాలపాలు చేస్తున్నాయి. వచ్చిపోయే పాదాచారులను వాహనదారులను వెంటాడి దాడి చేయడం జరుగుతుంది. తక్షణమే అధికారులు వీధుల్లోని కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని తాతపాపన్ పల్లి యాదవ సంఘం సభ్యులు మాజీ ఎంపిటిసి ఎక్కల్ దేవ్ వెంకటేష్ యాదవ్ తెలిపారు.

# కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలి



**- కొండాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)** ఎలాంటి పెండింగ్ లేకుండా కేసులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయాన్ని ఆవరణ పరిశుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్, పరిశీలించారు. కొండాపూర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డు లను తనఖీ చేస్తూ, కేసులు ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్ లో నమోదు చేయాలని అన్నారు. గ్రేవ్ కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, మర్డర్, డౌరీ డెత్ కేసులలో ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరాన్ని బట్టి టెక్నికల్ సపోర్ట్ తీసుకోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలో గల పోలీసు స్టేషన్ లను తరుచూ విజిటింగ్ చేస్తూ.. ఆయా కేసులలో ఎస్.హెచ్.ఓ లకు తగు సల హాలు సూచనలు చేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలో గల కేడీ, సస్పెక్ట్, రౌడీ షీట్స్ తెరిచిన వ్యక్తులను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. ముఖ్యంగా మిగతా 12లో..



## మరికల్ మండల వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(జనం సాక్షి):**

మరికల్ మండల వాలీబాల్ అసోసియేషన్ నూతన మండల కమిటీని, సోమవారం మరికల్ యువక మండలి భవనంలో, ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ ఎన్నిక జిల్లా వాలీబాల్ కమి టీ అబ్జర్వర్లు, సాయినాథ్, అనంతసేన, నవీన్, వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా, జి, రాజేష్ యాదవ్,ప్రధాన పోషకులుగా సుధాకర్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా జైపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రవి ప్రకాష్ యాదవ్, కార్య నిర్వాహణ కార్యదర్శులుగా సురేష్, అశోక్, కోశాధికారిగా: లక్ష్మీకాంత్, ఉపాధ్యక్షులుగా: కూసురు రవి,యువరాజ్ గౌడ్, బోయ అంజి, అనిల్ కుమార్ రెడ్డి,సంయుక్త కార్యదర్శిలుగా ఫారుక్, వెంకటేష్, మహేంద ర్, హాసేన్,కార్యవర్గ సభ్యులు గా: ఎరుకలి శ్రీను, రఘు, హనీఫ్,సలహాదారులుగా శ్రీనివాసులు టీచర్, హరిప్ర సాద్, రామన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అంజి, రఘు ట్రైసన్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు, రాజేష్ యాదవ్ మాట్లాడుతూ, గతంలో వాలీబాల్ అంటేనే మరికల్ మండలానికి ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక స్థానం ఉండేది, మళ్లీ అదే పూర్వవైభవం తీసుకొస్తా మని, గ్రామ స్థాయిలో యువ కులకు వాలీబాల్ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు, రాష్ట్రస్థాయి క్రీడాకా రులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు.

## ఆశలు అడియాశలు చేసిన రోడ్డు ప్రమాదం

### - రెండు జీవితాలను చిదిమేసిన కారు

**రాజాపూర్, సెప్టెంబర్ 22(జనంసాక్షి) :**




రాజాపూర్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ సమీపంలోని రేయింబో హెూటల్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తకోట మండలం పాన్‌గల్‌కు చెందిన రంజిత్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి తన మరదలు ను షంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో డ్రాప్ చేయడానికి తన కారులో వెళు తున్నారు. ఈ క్రమంలో హైదరాబాదు నుండి జడ్చర్ల వైపు వస్తున్న ఒక కారు డ్రైవర్ నిద్ర మత్తులో డివైడర్‌ను ఢీ కొట్టి ఇవతలి వైపు వెళుతున్న రంజిత్ కుమార్ రెడ్డి కారుపై ఎగిరి పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న రంజిత్ కుమార్ రెడ్డి, అతని మరదలు కారులోనే మృతి చెందారు. దింతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయి ంది. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## ఎస్ఎస్‌కే సమాజ్ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

### - రాష్ట్ర సిఎంసి సభ్యుడు నందు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(జనం సాక్షి):**

సహస్రార్జున క్షత్రియ సమాజ్ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని ఆసంఘం రాష్ట్ర సిఎంసి సభ్యుడు నందు నామాజీ, సంఘం పెద్ద నారాయణరావు నగరి కోరారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని ధూల్ పేట ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో ఆసఘం విద్యార్థి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సత్యనారాయణరావు చామకూర,ఉపాధ్యక్షులుగా ఉమాకాంత్ బసూదే, మంత్రిగా నారాయణరావు పవార్,ఉప మంత్రిగా తులసీదాస్,నగేష్ మిస్కిన్, కోశాధికారిగా కిరణ్ నగరి, నారాయణరావు కాంజి ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నందు నామాజీ మాట్లాడుతు సంఘం పేద విద్యార్థులకు చేయూత అందించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.



## హెూమ్ గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### - జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**



జిల్లాలో పని చేస్తున్న హెూమ్ గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డి.జి.పి. కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్‌ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సోమవారం తన కార్యాలయంలో హెూంగార్డ్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో హెూమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సక్రమంగా విధులు నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హెూమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్ రావు,ఆర్.టి. వెంకటేష్, ఆర్. ఎస్సై. విజయభాస్కర్, హెూమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అదనపు ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన కె. శంకర్



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అదనపు ఎస్పీల బదిలీలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా అదనపుగా ఎస్పీ అడ్మిన్‌గా వచ్చిన కె. శంకర్ సోమవారం జిల్లా పోలీస్ కా ర్యాలయంలో భాధ్యతలు స్వికరించారు. అనంతరం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐ.పి.ఎస్.ని ఎస్పీ ఛాంబ ర్‌లో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కేజీబీవీ విద్యార్థులు

**నర్వ, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):**

నర్వ కేజీబీవీ విద్యార్థులు 35వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో నారాయణపేట జిల్లా జట్టుకు కేజీబివి నర్వకు చెందిన నలుగురు విద్యార్థినులు అండర్-16 విభాగంలో ఎంపికైనట్లు పిఇటి త్రివేణి తెలిపారు.సోమవారం మరికల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో పాల్గొనే జిల్లా జట్టులో చోటు దక్కించుకున్నారు. ఎంపికైన విద్యార్థినులు పి.సుకన్య కె.లతకుమారి, వై.మౌనిక సి. భారతిలు ఈ నెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. కేజీబివి విద్యార్థులు క్రీడలలో కూడా విశేష ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయికి చేరుకోవడం చాలా గర్వకారణం అని పిఈటి త్రివేణి అన్నారు. ఈ సందర్భంగా కేజీబివి నర్వ ప్రత్యేక అధికారి శిరీష మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ,సహకారం,పోరాట స్ఫూర్తి వంటి విలువలను పెంపొందిస్తా యని రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా మెరుగైన ప్రదర్శన చేసి విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి



### -రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్ నగర్, బ్యూరో సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఎన్ ఐ.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 72 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను రెవెన్యూ అదనపు కలెక్టర్‌తో పాటు కలెక్టరేట్ ఏ. ఓ.సువర్ణ రాజ్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డకు ఎంబీబీఎస్ సీట్

**మక్తల్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**

పేదరికాన్ని జయించి ఓ రైతు బిడ్డ ఎంబీబీఎస్ సీట్ దక్కించుకుండు. మక్తల్ మండలం మద్వార్ గ్రామానికి చెందిన కురువ పీడెప్ప కుమారుడు సిద్దు నీట్‌లో ర్యాంక్ సాధించి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించిందించాడు. సిద్దుని తల్లి సత్తెమ్మ వ్యవసాయ కూలీ కాగా, తండ్రి పిడెప్ప వ్యవసాయం చేస్తూ తమ కొడుకుని చదివిస్తూ న్నాడు. తన నమ్మకాన్ని తన కొడుకు నిలబెట్టి నేడు గవర్నమెంట్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ రావడం పట్ల తండ్రి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామం నుంచి ఎంబీబీఎస్‌కు ఎంపికైన తొలి విద్యార్థి కావడంతో హర్షం వ్యక్తం సిద్దుని, వారి తల్లిదండ్రులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎంపి రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కర్ని శ్రీనివాస్, పృట నాగమ్మ, బాట నరసింహా, పృట అంజప్ప, ఏ రాజు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శరన్నవరాత్రులు ప్రారంభం





– అంబాత్రయ క్షేత్రంలో ప్రారంభమైనా శరన్నవరాత్రి ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం బిజ్జార్ లని ప్రసిద్ధఅంబాత్రయ క్షేత్రంలో ఆదిత్య పరాశ్రీ స్వామి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. భక్తులు దేవి మాలదారణ చేశారు.

**బాల త్రిపుర సుందరి దేవిగా బంగారు మైసమ్మ**

**జడ్చర్ల, సెప్టెంబర్ 22 (జనంసాక్షి):** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మండల కేంద్రంలో సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధితో పాటు పట్టణంలోని వివిధ మండపాలో, ఆలయాల్లో కొలువు దీరిన అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, హెూమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. కార్యక్ర మంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, విజయ్ కుమార్ ప్రియాంక దంపతులు, గుండు చంద్రశేఖర్, యాద గిరి, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే జడ్చర్ల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో, కావేరమ్మపేట గ్రామ చావిడి దగ్గర ఏర్పాటు చేసిన మంటపంలో, అంభ భవాని దేవాలయంలో, సకల దేవతల ఆలయం, గౌరీ శంకర్ కాలనీ, శ్రీనివాస నగర్, చైతన్య నగర్ బంగారు మైసమ్మ ఆలయం, గంగాపూర్ ఎల్లమ్మ దేవాలయం, శ్రీగిరి క్షేత్రం, లతాంబికా తపోవనం, హౌసింగ్ బోర్డ్ రామాలయాల్లో అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాలలో భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**భూలక్ష్మీ దేవి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు**

**మఖ్తల్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**

మఖ్తల్ పట్టణంలోని న్యూ మారుతీ నగర్ శ్రీనివాస నగర్ కాలనీ యందు వెలసిన శ్రీ భూ లక్ష్మమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. దేవాలయ ప్రాంగణంలో ధ్వజారో హణంతో ఉత్సవాన్ని ప్రారంభించి అమ్మవారిని పల్లకిలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ఊరేగించి పూజా కార్యక్రమం నిర్వహించి తిరిగి అమ్మవారి దేవాలయంలో కుంకుమార్చన అభిషేకం నిర్వహించి మొదటి రోజు అలంకరణలో భాగంగా బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారిని అలంకరించారు. అనంతరం ఆలయ నిర్వా హకులు మాట్లాడుతూ మఖ్తల్ పట్టణంలో శ్రీనివాస్ నగర్ కాలనీలో వెలసిన భూలక్ష్మీ దేవి అమ్మవారు ఎంతో మహిమ గల తల్లియని కొలిచిన వారందని కోరికలు తీర్చే కల్పతరువని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



**గుడేబల్లూర్‌లో దేవి నవరాత్రి వేడుకలు ప్రారంభం**

**కృష్ణ, సెప్టెంబర్ 22(జనం సాక్షి):** కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామంలో బోయినగిరి ఏరియాలో సోమవారం ఎస్ ఎస్ ఎల్ వి ఆధ్వర్యంలో నవరాత్రులలో భాగంగా జై భవాని మాత విగ్రహాన్ని ప్రతిష్ఠపించి, ఘనంగా పూజలు చేసిన ఉత్సవాలను ప్రారంబించారు. కార్యక్రమంలో సి. వెంకటేష్, వాకిటి గోపాల్, ఏర్మల్ అంజి, బి.కిట్టు,సి శివ, వి.శీను, సి.బసప్ప, బి.అంజప్ప ,బి.మహదేవ్, పెద్ద నారాయణ, దండు సూరి, నర్సింహ డీజే, కత్రి లింగు, వట్టేవోలా కిష్టప్ప, చందాపురం దశరత్ పాల్గొన్నారు.

**వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఘనంగా అంకురార్పణ**

**ధ్వజారోహణంతో ప్రారంభమైన ఉత్సవాలు**



**మక్తల్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడ లో కొలువైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అర్చకులు వంశీకృష్ణ జోషి ద్వజారోహణం నిర్వహించి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. గోవిందరావు, సురేంద్ర చారి, విద్యాసాగర్, నరేందర్, మఠం వాదిరాజ్, హన్మేశాచారి శ్రీకాంత్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**అంగరంగ వైభవంగా దసర శరన్నవరాత్రి ఉత్సవాలు**

**- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మార్వో**



**మక్తల్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ ప్రారంభమైనాయి. ఈసోమవారం అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్,మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షులు మనసాని సరళ, మహిళలు పాల్గొన్నారు.

**అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు**

**వీపనగండ్ల సెప్టెంబర్ 23(జనం సాక్షి) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాని అంగరంగ వైభవంగా ప్రతిష్ఠించారు.





అలరించిన వాసవి మాత ఉత్సవ విగ్రహ శోభాయాత్ర



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 22(జనంసాక్షి):** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మొదటి రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణతో పూజ వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రోచరణాల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు అక్టోబర్ 2న విజయదశమితో ముగుస్తాయి.ఈసారి తిథి వృద్ధి చెందడం వల్ల నవరాత్రులు 9 రోజులకు బదులుగా 10 రోజులు జరుగుతాయని,మొత్తం 11 రోజుల ఉత్సవాలు ఉంటాయని పండితులు చెబుతున్నారు.

**రాఘవేంద్ర కాలనీలో..** టెలిఫోన్ ఎక్ఛేంజ్ పక్కనగల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2 లో మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు.పూజారి జి.శ్రీనివాస్ శర్మ శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య ఇరువెంటి స్వామి అనురాధ ,కటకం వీరాచారి శోభ దంపతులతో గణపతి పూజతో పాటు అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీవాసులు పాలమూరు శివ , నాని, రఘురాం, శివ, సునీల్ ,శ్యామల, సువర్ణ ,రాధిక యాదమ్మ, నాగమణి, బాలమణి, రామకృష్ణ చిన్నారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.







**అలరించిన వాసవి మాత ఉత్సవ విగ్రహ శోభాయాత్ర**

జిల్లా కేంద్రంలో 55వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహ శోభాయాత్ర కోలాటాలు చెక్కభజనలు సాంప్రదాయ నృత్యాలతో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ శివాలయం నుండి సాయి బాలాజీ సిండికేట్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది శివకుమార్ శోభాయాత్రను ప్రారంభించారు. పట్టణ ఆర్యవైశ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ ఆర్యవైశ్య సిండికేట్ సభ్యులు పాల్గొన్నారు.







# పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం : కాంగ్రెస్

**కృష్ణ, సెప్టెంబర్ 22(జనం సాక్షి):** అనారోగ్యం తో బాధప డుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన కృష్ణ మండల మురహరి దొడ్డి గ్రామానికి చెందిన ఇద్దరికీ మంత్రి శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజప్పగౌడ సిఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కుమ్మరి నారాయణకు పది వేల చెక్కులు, దయాళ్ సుదర్శన్‌కు ఇరవైవేల చెక్కులను అందజేశారు. అనంతరం వారి మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు. కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , మాజీ యువజన కాంగ్రెస్ మండల నాయకులు పల్లె సురేష్ , మండల కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ , గుర్జల్ సంతోష్ పాటిల్, , మాజీ ఎంపీటీసీ నాగప్ప, రాకేష్, సోమ సంతోష్, తదితరులు, పాల్గొన్నారు.

# అనుచిత పోస్టులు పెడితే చర్యలు


- ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పండగల నేపథ్యంలో రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీ యంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు.సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

# పేద మహిళకు 10వేల ఆర్థిక సహాయం చేసిన రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(జనం సాక్షి):** ఆపదలో ఉన్న పేదలకు చేయూతని చ్చేందుకు తమ ఫౌండేషన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట పట్టణానికి చెందిన సానియా బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తుంది. ఈ విషయాన్ని రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు రాగా, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల చెక్కును సోమ వారం నారాయణపేటలో అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ అనారోగ్యంతో బాధప డుతూ పేదరికం కారణంగా వైద్యం చేయించుకోలేని ఎంతో మందికి ఆర్థిక సహా యం చేసినట్లు తెలిపారు. దీంతోపాటు విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణను పెంపొందించేందుకు తమ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు.అనారోగ్యంతో బాధపడు తున్న తనకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డికి సమస్య వివరించిన వెంటనే రూ.10వేలను అందజేయడం సంతోషంగా ఉందని బాధితు రాలు తెలిపారు. భవిష్య త్తులో పేదలకు ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలం దించాలని కోరారు. రాజ్ కుమార్ రెడ్డి వెంట విద్యార్థి నాయకులు ఫయాజ్ ఖురేషి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన రెడ్డి, గోపాల్ గౌడ్, నర్సింహ నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, ఎం.సంతోష్, రాజప్ప గౌడ్, అశోక్ బసుదే, జేకే అనిల్, రాజు ఉన్నారు.



# మెడిసిన్ సీటు సాధించిన అఖిలకు సిపిఎం సన్మానం

**వీపనగండ్ల సెప్టెంబర్ 23 (జనం సాక్షి)** వీపనగండ్ల మండల సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల గ్రామానికి చెందిన పంచర్ షాపు నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న రాజు వెంకటేశ్వరమ్మ దంపతులకు కూతురు అఖిల నీట్ పరీక్షల్లో 402 మార్కులు సాధించి వనపర్తి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించడంతో సిపిఎం గ్రామ కమిటీ నాయకులు అఖిలను సన్మానించారు. చిన్నప్పటినుంటే ప్రభుత్వ పాఠశాల, గురుకులాల్లో చదివి ఎంబీబీ ఎస్ సీటు తెచ్చుకోవడం గ్రామానికి మంచి గర్వ కారణం అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి వెళ్లాలని. మంచి డాక్టర్ గా ఎదిగి గ్రామా నికి సేవ చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, సిపిఎం నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, బాలస్వామి, శేఖర్ రెడ్డి, నక్క ఆంజనే యులు, వెంకన్న గౌడ్,టప్ప నరసింహ, తిరుప తయ్య, నవీన్, అఖిల కుటుంబ సభ్యులు ఉన్నారు.



# ముందస్తు అరెస్టు ప్రజాస్వామ్య విరుద్ధం

**- భిక్షపతి నాయక్, సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం**



**నంగునూరు, సెప్టెంబరు 22 (జనం సాక్షి) :** లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే కుట్రలను వెంటనే అరికట్టాలని తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు భిక్షపతి నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఇంటి ముందు సోమవారం జరిగే ధర్నాకు వెళ్ళకుండా రాజగోపాలపేట పోలీసులు భిక్షపతి నాయక్ ను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా భిక్షపతి నాయక్ మాటాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు వెళుతున్న తనను ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కుట్రలు కుతంత్రాలను పన్నుతూ అసత్య ప్రచారాలు చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో పాటు, సోయం బాపూరావులను పార్టీ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముందు నిర్వహిస్తున్న ధర్నా కి వెళ్లకుండా ముందస్తు అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే కుట్రలను వెంటనే నిలిపి వేయక పోతే గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. లంబాడీలపై జరుగుతున్న కుట్రలు వెంటనే మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

# 28 మెదక్ జిల్లా శాఖ ఎస్‌టియు నూతన అధ్యక్షులుగా రాజగోపాల్ గౌడ్

**మెదక్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** ఎస్‌టియుటిఎస్ మెదక్ జిల్లా శాఖ ఎకౌన్సిల్ సమావేశం ఎస్‌టియు భవన్ మెదక్ నందు ఆదివారం రాత్రి జరిగింది. ఎన్నికల్లో మెదక్ జిల్లా అధ్యక్షులుగా రాజగోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, ఆర్థిక కార్యదర్శిగా కిష్టయ్య, రాష్ట్ర కౌన్సిలర్లుగా శ్రీనివాస్, పోచయ్య, మహేందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా కుమార్, శివప్రసాద్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా అశోకు రెడ్డి, వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులుగా చల్లా రవి, భూపతి గౌడ్, అశోక్, నర్సింలు, అరుణ్ కుమార్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా మాయ చారి, పాండు, సుభాష్, దుర్గ, రాములు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మెదక్ జిల్లా శాఖ ఎస్‌టియు నూతన అధ్యక్షులుగా రాజగోపాల్ గౌడ్





**మెదక్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** ఎస్‌టియు టిఎస్ మెదక్ జిల్లా శాఖ ఎకౌన్సిల్ సమావేశం ఎస్‌టియు భవన్ మెదక్ నందు ఆదివారం రాత్రి జరిగింది. ఎన్నికల్లో మెదక్ జిల్లా అధ్యక్షులుగా రాజగోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, ఆర్థిక కార్యద ర్శిగా కిష్టయ్య, రాష్ట్ర కౌన్సిలర్లుగా శ్రీనివాస్, పోచయ్య, మహేందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా కుమార్, శివప్రసాద్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా అశోకు రెడ్డి, వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులుగా చల్లా రవి, భూపతి గౌడ్, అశోక్, నర్సింలు, అరుణ్ కుమార్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా మాయ చారి, పాండు, సుభాష్, దుర్గ, రాములు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మాకు న్యాయం చేయండి సార్

**రోడ్డు విస్తరణ కు భూములిచ్చాం**

**సాగుకోసం పాత రోడ్డు స్థలాన్ని ఇవ్వండి**

**అప్పాజీ పల్లి వాసులు**



**మెదక్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లేందుకు వేసిన 765 జాతీయ రహదారి నిర్మాణానికి మా స్వంత పట్టాభూములు కోల్పోయమని దీనికి గాను పాత రోడ్డు భూమిని కేటాయిస్తే సాగుచేసుకొని జీవనం గడుపుతామని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌కు సోమవారం ప్రజావాణి లో అప్పాజీ పల్లి గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు. మా పట్టా భూమిని రోడ్డు విస్తరణలో భాగంగా ఇచ్చినందుకు పాత రోడ్డును మాకు వ్యవసాయము చేసుకొనుటకు గతంలో ప్రభుత్వ అధికారులు హామి ఇవ్వడం జరిగిందన్నారు. అప్పాజిపల్లి గ్రామస్థులం మా యొక్క స్వంత పట్టా వ్యవసాయ భూమి కొల్చారం గ్రామ శివారులో గల సర్వే నెం. 908, 901, 906, 905, 904 లలోని పట్టా భూమిని రోడ్డు విస్తరణలో భాగంగా మేము ప్రభుత్వానికి ఇచ్చాము. భూమిని మేము రోడ్డుకు ఇచ్చిన సమయంలో గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి , జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ నర్సాపూర్ మరియు స్థానిక కొల్చారం తహసీల్దార్ లు వచ్చి మేము ఇచ్చిన భూమికి బదులుగా పాత రోడ్డులో గల భూమి మాకు ఇచ్చుటకు ఒప్పుకొని అధికారులు హామి ఇవ్వడం జరిగింది. అధికారుల హామీ మేరకు ఇట్టి భూమిని మేము సాగుచేసుకొ నుచున్నాము. కాని తేది: 02.09. 2025 నాడు కొల్చారం తహసిల్దార్ కార్యాలయానికి చెందిన కొందరు అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని ఖడీలు పాతడానికి ప్రయత్నించారు. కావున తమరితో మరోసారి విజ్ఞప్తి చేయడమేమనగా మాకు గతంలో నాయకులు మరియు అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఇట్టి భూమిని సాగు చేసుకొనుటకు అధికారులకు ఆదేశాలు జారీచేసి న్యాయం చేయగలరని కోరుతున్నాం గతంలో కూడా మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నిర్మాణము కొరకు "25 గుంటల" పట్టా భూమిని సైతం ఉచితముగా ఇవ్వడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో అప్పాజీపల్లి మాజీ సర్పం చ్ నాయని సునీత వెంకట్ గౌడ్, రైతులు కన్నీ బోయిన రామాంజం, కన్నీబోయిన నర్సింలు, యాదయ్య, పోచయ్య, సురేష్, లచ్చయ్య, కన్నీబోయిన యాదయ్య, యాదయ్య ఉన్నారు.

# నిరుపేదలకు "పట్నం" ధీమా

**పిఎంకె స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక కార్యక్రమాలు**
**యువతలో స్పూర్తిని నింపుతూన్న పట్నం మాణిక్యం**
**ప్రతి సోమవారం ప్రభుత్వఆసుపత్రిలో అన్నదానం**
**పిఎంకె ఆధ్వర్యంలో ఘనంగా బర్త్ డే వేడుకలు**










**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (నినాదం న్యూస్):** పట్నం మాణిక్యం ట్రస్టు ద్వారా మహిళలకు ఉచిత శిక్షంలో పాటు వాటికి సంబంధించిన మెటీరియల్ కూడా అందవేసి మహిళలు ఆర్థికంగా ఎదుగు దలకు కృషి చేస్తున్నారు. సంగారెడ్డిలో ట్రస్టు ద్వారా పేద మహిళలకు ఉచితంగా టైలరింగ్, మెహందీ డిజైనింగ్, బ్యూటిషన్, కంప్యూటర్ కోర్స్ లలో ఉచిత శిక్షణ ఇస్తూ దీమా ఇస్తున్నారు డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, (పిఎంకె) యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పట్నం మాణిక్యం.

**సామాజిక సేవలో తనదైన ముద్ర**

సామాజిక సేవ చేయడంలో పట్నం మాణిక్యం ముందు వరసలో ఉన్నారు. పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అన్నిరకాల సదుపాయాలను కల్పించే బాధ్యత తీసుకొని నిరుపేద కుటుంబ విద్యార్థులకు చేయూతనందిస్తున్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో పేద, మధ్యతరగతి మహిళలు ఉచిత కుట్టు శిక్షణ తరగతులను నిర్వహిస్తూ వారి జీవనోపాధికి తోడ్పడుతున్నారు. నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులను అందజేస్తున్నారు. ముస్లిం సోదరులకు పండుగ అయిన రంజాన్ పండుగను ఆనందంగా జరుపు కోవాలని శద్దేశ్యంతో సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

**ధార్మిక కార్యక్రమాల్లోనూ ముందు**

జిల్లావ్యాప్తంగా ముఖ్యమైన కూడలల్లో చత్రపతి శివాజీ విగ్రహాలు ఏర్పాటు చేయడంలో పట్నం మాణిక్యం ముందు నిలుస్తున్నాడు. మండలంలోని ఉత్తర పల్లి గ్రామ హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు పట్నం మాణిక్యం ను కలిసి శివాజీ విగ్రహం ఏర్పాటు నిమిత్తం విరాళం బడుగగా మెటనే విగ్రహం కొరకు రూ.3 వేల సహాయం అందించారు. ఉత్తర పల్లి గ్రామంలో యువరులు శివాజీ విగ్రహంకు ఏర్పాటుకు కూడా ఆర్థికసహకారం చేశారు. కంది మండల పరిధిలోని పజ్జెనగూడ తాండ శ్రీ ఆలయ 16వ వార్షికోత్సవానికి డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యల రూ. లక్ష విరాళం నిర్వాహకుల కు అందజేశారు. అలాగే సంగారెడ్డి ముండలం కొత్లాపూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ మాత కళ్యాణ మహెూత్సవానికి రూ.25 దేబు



విరాళం అందించి ఆలయాలపై ఆయన కున్న భక్తిని చాటు కున్నారు. ఇప్పటికే సంగారెడ్డి నియోజకవర్గం లోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలకు అలాగే ఆలయాల నిర్మాణానికి, విగ్రహాల ప్రతిష్టాపన కోసం విరాళాలు అందజేశారు. కొండాపూర్ లోని (ప్రైమరీ హెల్త్ సెంటర్ అభివృద్ధిలో భాగంగా పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలు విరాళం అందించగా, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికీ పట్నం మాణిక్యం ఫౌండేషన్ సేవలు అందించడమే లక్ష్యంగా పట్నం మాణిక్యం సేవల్లో దూసుకపోతున్నారు. సదాశివపేట మండలం పొట్టి పల్లి గ్రామానికి చెందిన. నాగమణి అనారోగ్యంతో వృతి చెందడంతో వెంటనే రూ. 20,000 ఆర్థిక సాయం అందించారు.

**అన్నదానం,పండ్ల పంపిణీ**

"పట్నం మాణిక్యం ఫౌండేషన్" ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సోమవారం పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్నం మాణిక్యం జన్మదిన సందర్భంగా సంగారెడ్డి పట్టణం ప్రభుత్వాసుపత్రిలోని వందలాదిమందికి అన్నదానం, పండ్ల పంపిణీ చేసి తమ ప్రియతమ నాయకునికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సంగారెడ్డి నియోజకవర్గం పిఎంకె యువసేన నాయకులు బిఆర్ఎస్ నాయకులు, పిఎంకె యువసేన నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పామ్ఆయిల్ ఫ్యాక్టరీలో రాజకీయాలు చేయడం తగదు

**కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితోనే ఫ్యాక్టరీ నిర్మాణం**
**గత కాంగ్రెస్ పథకాల పేర్లు మార్చి లక్షల కోట్లు దోచుకున్నారు**
**టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**

**నంగునూరు, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**
రైతుల ఫ్యాక్టరిలో హరీష్ రావు రాజకీయం చేయడం సిగ్గు చేటని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మండిపడ్డారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్,కిషన్‌తో కలిసి విలేకరుల తో మాట్లాడారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, సిద్దిపేట జిల్లా రైతుల అభివృద్ధి కోసం మూడు వందల పది కోట్ల రూపాయల పైచిలుకు నిధులు మంజూరుచేశారు, తుమ్మల నాగేశ్వరావు కృషి చేసి పామాయిల్ ఫ్యాక్ట్రీ పూర్తి చేశారు. మరి హరీష్ రావు ఎంచేశారని సందర్శిస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే హెూదాలో సందర్శిస్తే ఆ హుందా తనంతో మాట్లాడలే కానీ వారు చేయని పని మా ప్రభుత్వం పూర్తిచేసి అందు బాటులోకి తెస్తే అభినందనలు తెలుపల్సింది పోయి కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి పేరొచిందని జిర్ణించుకోలేక కండ్లల్లో నిప్పులు పోసుకోవడం స్పష్టంగా హరీష్ మాటలలో



కనబడటం ప్రజలు గమనించరని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి కోసం నిర్మించిన ఫ్యాక్టరిలో, బిఆరెఎస్ పార్టీ కార్యాలయం లో లాగ అరుపులు కేకలు సమావేశాలు చెయ్యడం దివాళాకోరుతనం అన్నారు.గత కాంగ్రెస్ జలయజ్ఞం తోనే నేడు వారి సాగు పెరిగింది తప్ప, కెసిఆర్ హరీష్ లు చేసిందేమిలేదన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**
ప్రమాదవశాత్తు పారిశుద్ధ కార్మికుడు విధులు నిర్వహించి చెరువుకు వెళ్లి స్నానం చేసేటప్పుడు ప్రమాదవశాత్తు కాలజారి మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.10 వేలు చందంపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీ అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ తాటికొండ శ్రీలత స్వామి రుద్రారం తాజా మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్ మాజీ ఎంపిటిసి ఉప్పల శివకుమార్ మాజీ ఉప సర్పంచ్ మంద్ర ప్రసాద్ వార్డు సభ్యులు చాకలి నరేష్ కర్రె రాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రక్తహీనతతో బాధపడకూడదు



**చిలప్ చేడ్,22సెప్టెంబర్ జనంసాక్షి :** పోషణ మాసం సందర్భంగా మండల సమైక్య సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది సమావేశంలో ఆకు కూరల స్టాల్ ఏర్పాటు చేసుకొని గ్రామ సంఘం అధ్యక్షులకు ఎనీమియా చాలెంజ్ గురించి వివరించారు. ఎవరు కూడా రక్తహీనతతో బాధపడకూడదని, తమ గ్రూపు సభ్యులందరికీ కూడా ఎనీ మియా చాలెంజ్ గురించి వివరించాలని చెప్పారు. చివరగా అందరితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఏపీఎం గౌరీ శంకర్ సీసీలు వెంకటలక్ష్మి,పురుషోత్తం, శ్రీకాంత్, లక్ష్మణ్, విజయలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షులు, ప్రశాంతి,శ్వేత,ఐసీడీఎస్ సూపర్వైజర్ సంతోషిమాత పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**మక్తల్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**
ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్తాపూర్ గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం పట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎరుకలి వెంకటేష్ బియ్యం ఓనరు, రేషన్ బియ్యాన్ని రవాణా చేస్తున్న ఎరుకలి హరీష్ అనే వ్యక్తులు ఇద్దరు 2 క్వింటాళ్ల 45 కిలోల రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంచినందున రేషన్ బియ్యాన్ని పక్క సమాచారంతో పట్టుకొని ఊట్కూర్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. డిటి పంచనామా అనంతరం ఎరుకల వెంకటేష్, ఎరుకలి హరీష్‌లపై కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.





## ఘనంగా పోషణ మహోత్సవాలు

**చేర్యాల సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, పావని చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సెప్టెంబర్‌లో జరిగే పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ నాగమణి, పావనిలు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు, తల్లులు, పిల్లల సమగ్ర అభివృద్ధికి తగినంత పోషకాహారాన్ని నిర్ధారించడమే దీని ప్రధాన లక్ష్యమని అన్నారు. పోషణ్ అభియాన్ మాస ఉత్సవాలు సెప్టెంబర్ 17 నుంచి అకోబర్ 16 వరకు జరుగుతాయని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు పోతిరెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగిందని అని అన్నారు. పోషణ అనేది ముఖ్యంగా పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం పిల్లలు, స్త్రీలలో పోషకాహార లోపం, రక్తహీనతను తగ్గించడమే దీని ప్రధాన లక్ష్యమని అని అన్నారు. అనంతరం పోషణ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కత్తుల అండాలు, గర్నపల్లి ఉపేంద్ర, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**- వీరన్నపేట తాజామాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి**

**చేర్యాల సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిధి అండగా నిలుస్తుందని వీరన్నపేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి అన్నారు. వీరన్నపేట గ్రామానికి చెందిన చిగుళ్ల చిన్న అయ్యాలం గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో ఇబ్బంది పడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకుంటున్న విషయం



తెలుసుకున్న కొండపాక బిక్షపతి సదరు కుటుంబానికి భరోసానిచ్చి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించడంతో రూ 50వేల రూపాయలు చెక్ రావడంతో సోమవారం రోజు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి, లబ్ధిదారుడు చిగుళ్ల చిన్న అయ్యాలం మాట్లాడుతూ.. లబ్ధిదారునికి చెక్కు రావడంలో సహకరించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

**అమీన్పూర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**

ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ ఎంక్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానందం రూ.ఐదు లక్షల సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. పటేల్ గూడ గ్రామ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి ప్రతీకగా పటేల్ గూడను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి, జహీరాబాద్, బీదర్ రోడ్‌పై ఎంపీ చర్చ

### ట్రాన్స్‌పోర్ట్ టూరిజం కల్చర్ కమిటీ చైర్మన్‌ను కలిసిన ఎంపీ సురేష్ శెట్కార్





**నాగల్గిద్ద సెప్టెంబర్ 22 (జనం సాక్షి)** రాజస్థాన్‌లోని జైసాల్మేర్‌లో సోమవారం జరిగిన ట్రాన్స్పోర్ట్ టూరిజం కల్చర్ కమిటీ చైర్మన్ సంజయ్ ఝ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రాన్స్పోర్ట్ టూరిజం కల్చర్ కమిటీ సభ్యులు జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ శెట్కార్ పాల్గొని సంగారెడ్డి, జహీరాబాద్,బీదర్ రోడ్‌పై ఎంపి సురేష్ శెట్కార్ చర్చించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ,జహీరాబాద్,బీదర్ మార్గాన్ని కర్ణాటకలో 8 కిలోమీటర్ల వరకు విస్తరించాల్సిన అవసరంపై ముఖ్య చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ ఎంపీ రాహుల్, కర్ణాటక ఎంపీ హెగ్డే (మాజీ స్పీకర్, కర్ణాటక అసెంబ్లీ), కేరళ ఎంపి జాన్ బిట్టాలు, ఎంపీ సుధా నారాయణ మూర్తి (ఇన్ఫోసిస్ చైర్మన్ నారాయణ మూర్తి సతీమణి), బీహార్ ఎంపీ తకూర్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై కళాప్రదర్శన

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 22 :** జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చేర్యాల మండలం గుర్జకుంట గ్రామంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలపై అప్రమత్తం ఉండాలని కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సారధి కవి గాయకుడు పిన్నింటి రత్నం కళాకారుల టీం లీడర్ పిల్లిట్ల శ్యామ్ సుందర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని విష జ్వరాలు అనగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికున్ గున్యా లాంటి ప్రాణాంతక వ్యాధులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు సనువాల కనకయ్య, గెంటే హరి ప్రసాద్, పన్నీరు శ్రీనివాస్, తండా బిక్షపతి,ఎల్లా సిద్ధులు, రాచపల్లి శైలజ,తదితరులు పాల్గొన్నారు.



## రంగంపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా గొండ కృష్ణ



**మెదక్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):** కొల్చారం మండలం రంగంపేట ముదిరాజ్ సంఘం నూతన కమిటీని కమిటీని ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రంగంపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా గొండ కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఉసికె సుధాకర్, ఎంబరి శంకర్, దీక్షితుల ప్రసాద్, కార్యదర్శిగా బొగ్గుల సుదర్శన్, కోశాధికారి గా ఊరడి విజయ్, సలహా దారులు ఊరడి మల్లేశం, ఎంజాల శ్రీనివాస్, బొగ్గుల అమరేందర్, పసుల మల్లికార్జున్, ముల్లెల రుక్మీష్, బొగ్గుల మల్లేశం, ముల్లెల ఆంజనేయులు, గొండ బిక్షపతి ఎంపికయ్యారు.

## వరద ఉధృతికి వ్యక్తి గల్లంతు

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



**రాయికోడు, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)** వాగులో గల్లంతై వ్యక్తి మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కుస్నూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కుస్నూర్ గ్రామానికి చెందిన మ్యాచ్కురి క్రిష్ణ(42) ఆదివారం సాయంత్రం రాయికోడ్ చౌరస్తాలో కూరగాయల సంతకు వెళ్లి మోటార్ సైకిల్ పై తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలో ఉన్న గుర్మిళ వాగులో పడ్డాడు. ఇది గమనించిన గ్రామస్తులు పైకి తేవడానికి తీవ్రంగా ప్రయ తించిన వరద ఉధృతి పెరగడంతో ఆ వరదలో గల్లంతు అయ్యాడు. వెంటనే స్పందించిన జైరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్,పలువురు పోలీస్ సిబ్బంది, ఎన్‌డిఆర్ఎఫ్ బృందం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టినప్పటికి ఫలితం లేకుండా పోయింది,కాగా సోమవారం పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు గాలించగా గ్రామ శివారులో మృతదేహం లభ్యం అయ్యింది. దీంతో గ్రామంలో



తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య,ముగ్గురు కూతుర్లు వున్నారు. మృతుని భార్య జరినమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయికోడు ఎస్సై చైతన్య కిరణ్ జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు :** కుసునూరు వాగులో పడి గల్లంతై మృతి చెందిన మచ్కురి కృష్ణ కుటుంబాన్ని సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య తాసిల్దార్ ఆశాజ్యోతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్‌లు పరామర్శించి ఓదార్చారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని ప్రతి ఒక్కరు కంటతడి పెట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ విషయాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహా దృష్టికి తీసుకెళ్లి మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో చేర్యాలవాసి హైదరాబాదులో మృతి

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 22 :** చేర్యాల మండలం కడవేర్గు గ్రామానికి చెందిన మెరుగోజు నగేశ్ చారి (38) కాప్రా మండలం జవహర్ నగర్ పరిధి



చెన్నాపూర్ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కడవేర్గు గ్రామానికి చెందిన మెరుగోజు నగేశ్ చారి, అనిత దంపతులు బాలాజీనగర్ లోని ఆదర్శనగర్ లో నివాసం ఉంటూ ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. రోజువారిలాగా ఆఫీస్ కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



- విద్యుత్ దీపాలతో అలంకరించిన ముమ్మాదేవి ఆలయం



**రాయికోడు, సెప్టెంబర్ 22 (జనం సాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ ముమ్మాదేవి ఆలయంలో సోమవారం నుండి దేవి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీ ముమ్మాదేవి ఆలయంలో నిర్వహించనున్న దేవి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ప్రతిరోజు వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

**ప్రతిరోజు వివిధ కళాకారులచే భజన కీర్తనలు**

దేవీ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ముమ్మాదేవి ఆలయంలో రాయికోడ్ లోని శ్రీ వీరభద్రేశ్వర,పాండురంగ, హనుమాన్ భజన మండలి భక్తులు అమ్మ వారి సన్నిధిలో మొదటి రోజు భజన కీర్తనలు నిర్వహించారు.ప్రతిరోజు వివిధ గ్రామాల కళాకారులఛే భజన కీర్తనలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈనెల 30న రాత్రి పది గంటల నుండి మహా కళాకారులచే సంగీత దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. ప్రతిరోజు దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పా రు. అక్టోబర్ 1న మహా అన్నప్రసాద కార్యక్రమం,అదేరోజు సాయంత్రం 6 గంటలకు నుండి రాయికోడు గ్రామ పురవీధుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.వివిధ గ్రామాల లోని భక్తులు,భజన మండలి సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

**పేటలో ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రుల పూజలు**

**సదాశివపేట సెప్టెంబర్ 22(జనం సాక్షి)**

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సదాశివాపేట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద జై భవాని యూత్ అసోసియే షన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు దేవి శరన్నవరాత్రుల పూజలో స్థానిక ఎమ్మెల్యే తనయుడు చింతసాయి దంపతులు, మాదిశెట్టి ప్రకాశం దంపతుల ప్రత్యేక పూజల అనంతరం దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. కార్యక్రమంలో జై భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఆకుల శివకుమార్, నాయకులు సంగన్న, రాచన్న స్వామీ, మునిపల్లి నాగు, చింటూ స్వామీ, చిన్న, ముంగి మలేషం, అవుసలి సుధాకర్, అనిల్ గౌడ్, కనక ప్రవీణ్, ఆకుల వీరు చందు, అనిమిశెట్టి విశ్వనాథ్, కటకం కిరణ్ తదితరులు పాల్గొన్నా రు. ప్రతిరోజూ వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహి స్తూ శరన్నవరాత్రులను వైభవంగా కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.





**శైలపుత్రిగా వనదుర్గమ్మ**

**పాపన్నపేట, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :**

మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.గంగమ్మ కు హారతి ఇచ్చి పూజించారు. విశేష పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజగోపురం నుండి గోకుల్ షెడ్ వరకు ఉత్సవ విగ్రహా ఊరేగింపు పల్లకీ లో కన్నుల పండువగా సాగింది. అర్చకులు శంకర్,పార్థివ,రాజేష్ శర్మ లు మాతకు ప్రత్యేక పూజలు చేశారు. మొదటి రోజు వనదుర్గమ్మ ముదురు పసుపు రంగు వస్త్ర అలంకరణలో బాల త్రిపుర సుందరీ (శైలపుత్రి) రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ఈవో చంద్రశేఖర్ తగు ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

**అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం**



**అమీన్పూర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**

అమీన్పూర్ మండల పరిధిలో సోమవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో దేవత బాలా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అమీన్పూర్ మండల పరిధిలోని ఆయా కాలనీలో దుర్గాభవాని మండపాలను ఏర్పాటు చేశారు.

**బాలాత్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం**

**నంగునూరు,సెప్టెంబర్ 22( జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, కొండంరాజుపల్లి గ్రామంలో గల శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనాయి. విజయదశమి రోజున అమ్మవారి పల్లకి సేవ, శమి పూజ కలశ ఉద్వాసన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ నారోజు సురేష్ ఆచార్యులు తెలియజేశారు. పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, మహిళా మణులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



**వాసవి ఆలయంలో శరణన్నవరాత్రి వేడుకలు**

**సంగారెడ్డి సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**

సంగారెడ్డి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి వేడుకలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి పూజ ఆలయ కమిటీ చైర్మన్ తో పాజి అనంత కిషన్ దంపతుల ఆధ్వర్యంలో జరిగాయి. అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేక కార్యక్రమాలను చేశారు. మొదటిరోజు అమ్మవారిని దుర్గామాత రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. తొలిరోజు పూజలు ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు బాలూరి శంకర్, తాటికొండ జగదీశ్వర్, కన్నయ్యగారి మనోహర్, మిరియాల లక్ష్మీనారాయణ, సంతోష్ దంపతులు కూర్చున్నారు. ప్రతిరోజు అమ్మవారిని గొప్ప రూపంలో అలంకరిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంత కిషన్ తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

**ధాన్య లక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనం**



**వెల్దండ, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :**

మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ధాన్యలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పు అంజనేయులు, జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల చేత కుంకుమార్చన గావించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆనంద్ కుమార్ ఉప్పు అంజనేయులు, జ్యోతిలను నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బికుమాండ్ల శ్రీనివాస్ దంపతులను సర్పంచ్ భూపతిరెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు పూరి వజ్ర లింగం, మిర్యాల రాజయ్య, పూరి రమేష్, జూలూరి సత్యనారాయణ. జూలూరి కుమార స్వామి పూరి ఎర్ర వజ్ర లింగం. జూలూరి ఈశ్వరయ్య ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పోలాది సంతోష్, కోశాధికారి పూరి అనిల్, జూలూరి బాలస్వామి, పూరి శివ, పసుపుల రాఘవేందర్, ఆలంపల్లి కృష్ణ, బాదం జగదీశ్వర్, కిరణ్, శ్రీకాంత్, తోపాటు ఆర్యవైశ్య మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**గుండాల దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రములు**

**అందజేసిన గునుగంటి మధుసూదన్ రావు**

**వెల్దండ సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :** వెల్దండ మండలం లోని గుండాల శ్రీ అంబారామలింగేశ్వర స్వామి దేవాల యంలో జేపల్లి వాస్తవ్యులు గునుగంటి మధుసూదన్ రావు దేవి శరన్నవరాత్రులకు, ప్రతి శుక్రవారం, విశేష పండుగలకు అమ్మవారికి 30పట్టు వస్త్రములు సమర్పించినారు. అల్వాల్ రెడ్డి, కోటి ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ, నరహరి శర్మ, సురేష్ శర్మ, సిబ్బంది కిషన్ పాల్గొన్నారు.





**వరిగుంతంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు**

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి దంపతులు**

**మెదక్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి):**

జిల్లాలోని కొల్చారం మండల వ్యాప్తంగా శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి దంపతులు మేఘమాల సంతోష్ కుమార్ అమ్మవారికి విగ్రహ ప్రతిష్ట , మంగళ హారతులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారు శక్తి స్వరూపినిగా , సర్వ మంగళ కరాతరంగా భక్తులు ఆరాధనీయులుగా భావించబడుతూ, ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలలో గ్రామ ప్రజలంతా ఘనంగా ఆరాధించ బడుతున్నారని వారు తెలిపారు. వనదుర్గ దేవి దయతో గ్రామ ప్రజలు, పాడిపంటలు, పశువులు, చల్లగా వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, పెద్దలు, చిన్నలు యువజన సంఘన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనం**

**- దేవాలయ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ జూలూరు రమేష్ బాబు**

**కల్వకుర్తి సెప్టెంబర్ 22 (జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.
భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు మొదటి రోజు నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ ట్రస్ట్ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్,డి నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయి అని దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు తెలిపారు.



# పామాయిల్ కర్మాగారంతో రైతుల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు



ప్రాజెక్టుల వల్ల తెలంగాణలో సాగు నీటికి ఇబ్బందులు తొలగిపోయాయని చెప్పారు. కేసీఆర్ చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులయిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, దిండి ఎత్తిపోతల పథకాలు, మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యాంల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు ఆరు మీటర్లు పెరిగి రాష్ట్రం సస్యశ్యామలంగా మారిం దన్నారు. సత్తుపల్లి, అశ్వారావుపేట సముద్రతీరానికి 100 కిలోమీటర్ల దూరం లో ఉంటాయని చెప్పారు. దీని వల్ల గాలిలో తేమ శాతం సరిపోయేంత ఉం డడం వల్ల అక్కడ మాత్రమే పామాయిల్ పంట పండుతోందన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనకు పోయినప్పుడు అక్కడ పామాయిల్ రైతులను చూసి ఆశ్చర్య పోయానని చెప్పారు. పామాయిల్ తోటలకు కోతుల బాధ లేదు. చీడ పట్టే బాధ లేదు. ఒక్కసారి పెడితే 30 ఏళ్ల వరకు నెలనెలా జీతం పడినట్టు ఆదాయం వస్తోందని అక్కడి రైతులు తెలిపారని చెప్పారు. సిద్దిపేటకు పామాయిల్ పంట తీసుకొద్దామని ప్రయత్నం చేసిన తొలినాళ్లలో ఇక్కడ ఆయిల్ ఫామ్ సాగు సాధ్యం కాదన్నారని చెప్పారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ రీసెర్చ్(ఐఐఓఆర్) వారు చెప్పితే తప్ప ఇక్కడ పామాయిల్ సాగు చేయలేమని అధికారులు చెప్పారన్నారు.

గాలిలో తేమ శాతం తక్కువగా ఉందని, ఇక్కడ పామాయిల్ సాగు జరగదు అని తేల్చి చెప్పారని గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టుల వల్ల తెలంగాణ ప్రాంతమంతా పామాయిల్ పంట సాగుకు అనుకూలంగా మారిందన్నారు. 2019లో అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ తోపాటు చెరువులు, చెక్ డ్యాంల్లో నీళ్లు నింపినట్లు తెలిపారు. ఐ ఐ ఓ ఆర్ 2021లో పరిశోధన చేసి గాలిలో తేమ శాతం పెరిగిందని ఇక్కడ పామాయిల్ సాగు చేసుకోవచ్చు అని ప్రకటించిందన్నారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలో ఆయిల్‌పాం సాగు అవుతొందన్నారు.

బిఆర్ఎస్ హయాంలో 2022 ఏప్రిల్ నెలలో ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఈ కర్మాగారానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పామాయిల్‌కు పుట్టినిల్లు మలేషియా అనీ అక్కడి టెక్నాలజీ బాగుందని భావించి ఆ టెక్నాలజీతో ఇక్కడ కర్మాగారాన్ని నిర్మిం చినట్లు తెలిపారు. భారతదేశంలో ఏ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలో అయినా వంద టన్నుల గెలలు పంపితే 19 టన్నుల ఆయిల్ మాత్రమే వస్తుందన్నారు. నర్మెటలో నిర్మించిన ఫ్యాక్టరీలో 100 టన్నుల గెలల నుంచి 20 టన్నుల పామాయిల్ వస్తుందని తెలిపారు. ఈ లాభాలు రైతుకే వస్తాయన్నారు. గోద్రెజ్, నవ భారత్, పతంజలి కంపెనీ వాళ్ళు వచ్చి ఈ టెక్నాలజీని చూసి పోతున్నారని చెప్పారు. తాము పడ్డ కష్టానికి ఫలితం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నిర్మాణంలో ఏమాత్రం కష్టపడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రిబ్బను కత్తిరించడానికి కత్తెర జేబులో పెట్టుకొని బయలుదేరాడని ఎద్దేవా చేశారు. ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టాలని కే సీ ఆర్ ఆలోచించారని చెప్పారు. పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు కోసం ప్రణాళికలు కూడా సిద్ధం చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో నిలిచి పోయిందన్నారు. మళ్ళీ కేసీఆర్ వస్తారని, జిల్లాకు ఒక పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. వరి, మొక్కజొన్న పంటల్లో రూ.60 వేల నుంచి రూ.70 వేల కంటే లాభం లేదన్నారు. ఇక ముందు లాభసాటి పంట అయిన పామాయిల్ ను రైతులు సాగు చేయాలని కోరారు. పామాయిల్ తోటల్లో కోకో పంటల సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు.



# పేట శక్తి పీఠంలో ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**- శ్రీ బాలాత్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు**


**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం – శక్తి పీఠంలో సోమవారం దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్స వాల సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమంలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు శ్రీ దోమ సుధాకర్ వాణి దంపతులు పాల్గొన్నారు.శ్రీ బాలా త్రిపురసుందరి దేవికి అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చన వేడుకలు నిర్వహించారు.పూజా క్రతువులు శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ,ప్రముఖ కృష్ణ యజుర్వేద స్మార్త పండితులైన బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి గారి మార్గదర్శనములో నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు లకు శాంతనంద పురోహిత భక్తులకు దేవి మాలదారణ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**బాల త్రిపుర సుందరిదేవి అలంకరణలో వాసవి మాత**

**మల్దకల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ సన్నిధిలో దసరా శరన్నవరాత్రి సందర్భంగా సోమవారం వాసవి మాత బాలత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు.గోపూజ, పంచామృత అభిషేకం, హెూమము, కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి.విశిష్ట పూజా దాతలు బాదాం శ్రీనివాసులు దంపతులు, సింగనీడు నరసింహయ్య దంపతులు,ఇట్టి కార్యక్రమాలలో పాల్గొన్నవారు కనేకల్ వీరేష్,ఇల్లూరు సత్యనారాయణ, ఇల్లూరు గంగాధర్,పల్ల వెంకటేష్,గుబ్బ వెంకటేష్,ఇస్కాల నరేందర్, గనేకల్ రామకృష్ణ,తాటికుంట లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. మంగళవారంగాయత్రీ దేవి అలంకారం పూజ అభిషేకము హెూమము ప్రతిరోజు లాగానే జరుగును. ఆర్యవైశ్యులందరూ సకాలంలో వచ్చి కార్యక్రమాలను విజయవంతం కోరారు.

**తొలిరోజు పూజలు అందుకున్న అమ్మవారు**

**చిలప్ చేడ్,22సెప్టెంబర్ జనంసాక్షి :**

శరన్నవరాత్రుల ఉత్సవాలకు ముస్తాబైన అమ్మవారు చిలప్ చేడ్ మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులో మంజీర నది తీరాన వెలిసినటువంటి శ్రీ చాముండేశ్వరి మాత అమ్మవారు శరన్నవరాత్రుల్లో అమ్మవారు తొమ్మిది రోజులు ఒకే అవతారంలో దర్శనం ఇవ్వనున్నారు.



# గుడెబల్లూర్ శివారులో గుర్తు తెలియని శవం లభ్యం

**కృష్ణ, సెప్టెంబర్ 22(జనం సాక్షి):**

కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామం శివారులో ఎన్ ఎచ్ 167 డివైడర్ దగ్గర సోమవారం గుర్తు తెలియని యువకుని శవాన్ని గుర్తించారు 167 గుడేబల్లూరు గ్రామస్థులు, ఎన్ ఎచ్ 167 రోడ్డు బ్రిడ్జి సమీపంలో రోడ్డు పక్కన ఎడమ డివైడర్ పక్కన ఒక గుర్తు తెలియని శవం పడియున్నదని గుడేబల్లూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ రఘు స్వామి తెలిపారు.రఘుస్వామి అక్కడకు వెల్లి చూడగా ఒక గుర్తు తెలియని బాగా కుళ్ళిన శవం ముఖము సరిగా కనిపించని యువకుని శవం ఉన్నది. వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరములు ఉండవచ్చు. నల్లని పాయింటు ,డార్క్ బ్రౌన్ కలర్ ఫుల్ షర్టు డ్రాయర్ ధరించి ఉన్నాడు మొత్తం వెతకదా ఎటువంటి అడ్రసు తెలియలేదు గ్రామపంచాయతీ సెక్రటరీ రఘుస్వామి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై తెలిపారు.

## గేదెపై బీహార్ వ్యక్తి బలాత్కారం

**చిన్న శంకరం పేట సెప్టెంబర్22 (జనం సాక్షి) :** మండలంలోని మిర్జాపల్లి గ్రామానికి చెందిన మల్ల కొల్ల సిద్ధ రాములు బర్రెలను దూడలను మిర్జాపల్లి గ్రామ శివారులో గల తన షెడ్డులో కట్టివేయగా ఆదివారం రాత్రి ఒక కంపెనీలో పని చేసే కార్మికుడు రోహిత్ అను అతడు ఒక దూడను బలాత్కరించి కొట్టు కుపోతుండగా యజమాని చూసి ఆపి పోలీసు వారికి ఫిర్యాదు చేయగా ఎస్సై నారాయణ గౌడ్ కేసు నమోదు చేశారు.



# రోడ్లపై తిరిగి ఆవులను గోశాలకు తరలించండి

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(జనం సాక్షి):** జిల్లా కేంద్రంలో రోడ్ల పైన ఉన్న ఆవులను యజమానులకైనా అప్పగించేలా చర్యలు తీసుకోవాలని...లేదా గోశాలకు తరలించేలా ప్రత్యేక చూపాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో సోమవారం నారాయణ పేట మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. ఆవులకు లంపిస్ అనే వ్యాధి సోకి ఇప్పటికే ఐదు ఆవులు మృత్యువాత పడ్డాయి అన్నారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను తిని ఆవులు అనారోగ్యం పాలవుతున్నాయన్నారు. ఈ అంశాల పై వెంటనే కమిషనర్ స్పందించి చొరవ తీసుకో వాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్, నగర అధ్యక్షులు నీరటి వెంకటేష్, విజయ్, ఆకాష్, అనిల్, చక్రి, శివ లడ్డు, నగేష్ , చరణ్, సతీష్, వెంకటరమణ పాల్గొన్నారు.




# పల్లె వెలుగు బస్సు ఎరుగని - నీలిపల్లి గ్రామ ప్రజలు

**మల్దకల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**

మండలంలోని నీలిపల్లి గ్రామానికి ఇప్పటివరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని వందలాది మంది విద్యార్థులు,వృద్దులు ఇతర గ్రామాలకు వెళ్లవలసిన సందర్భంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్ సునీతకు గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూస్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా నేటికి గ్రామీణ ప్రజలకు బస్సు సౌకర్యం లేకపోవడం బాధకరమని అన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు డి. రత్నమయ్య,డి.అభిషేక్,అడ్డాకుల ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దామోదర్ రెడ్డి

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 22(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు మరియు పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (స్పెషల్ పిపి)గా న్యాయవాది పెద్దిరెడ్డి దామోదర్ రెడ్డిని నియమి స్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశా నుసారం ఆయన నియామక పత్రం అందుకున్నారు. అనంతరం అదే రోజు నాగర్ కర్నూల్ జిల్లా కోర్టులో పోక్సో స్పెషల్ పి.పి.గా విధుల్లో చేరారు. రాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ ప్రభుత్వ హోమ్ (న్యాయశాఖ) శాఖ ఉత్తర్వుల మేరకు ఆయన స్పెషల్ పిపిగా మూడు సంవత్సరాలు సేవలు అందించనున్నారు. నాగర్ కర్నూల్ కోర్టు జిల్లా కోర్టుగా ఆవిరి భావించిన తర్వాత దామోదర్ రెడ్డి రెండవ ప్రభుత్వ స్పెషల్ పిపిగా



విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు మూడు దశాబ్దాల నుండి న్యాయ వాద వృత్తి లో అనుభవం ఉందని, ఎన్నో సివిల్ మరియు క్రిమినల్ కేసులను పరిష్కరించానని, దశాబ్ద కాలంగా లోక్ అదాలత్ మెంబర్ గా సేవలు అందించానని అన్నారు. వృత్తిలో సుదీర్ఘ కాలం అనుభవం ఉండడం చేత ప్రభుత్వం తనకు అవకాశం కల్పించిందని అన్నారు. ఈ అవకాశం కల్పించడంలో సహకరించిన ఏం.ఎల్.సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డికి, బార్ కౌన్సిల్ మెంబర్ హనుమంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్పెషల్ పిపిగా ఎన్నికైన సందర్భంగా దామోదర్ రెడ్డికి నాగర్ కర్నూల్, కొల్లా పూర్, అచ్చంపేట, కల్వకుర్తి బార్ ప్రెసిడెంట్లు, న్యాయ వాదులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# టీబీ రోగులకు పోషక కిట్లు పంపిణీ



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్22(జనం సాక్షి):** టిబి ముక్తభా రత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం టీబీ రోగు లకు పోషక కిట్లను పంపిణీ చేశారు. నారాయ ణపేట జిల్లా కలెక్టర్ కార్యా లయంలో నారాయణ పేటలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతులమీదుగా జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే జయచంద్ర మోహన్ సమక్షంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వై.మల్లికా ర్జున్ , ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిత్య గౌడ్, కోశాధి కారి డాక్టర్ గీత ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు 50 పోషకా హార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సత్య ప్రకాశ్ రెడ్డి, శ్రీధర్ ఎన్‌టిఎల్‌ఎస్, టి. బిక్షపతి డి.పి.ఓ.పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామికి బంగారు పాదాలు వితరణ





**మల్దకల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి)**

ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ధరూర్ మండలం మన్నపురం గ్రామానికి చెందిన ప్రేమ్ కిషన్ రావు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో తయారు చేయించిన బంగారు పాదాలను స్వామివారికి బహూకరించారు. ఈ సందర్భంగా బంగారు పాదాలను స్వామి ముందు ఉంచి పూజలు నిర్వహించి అలంకరింపజేశారు. అనంతరం మన్యుసూక్త హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో సత్య చంద్రారెడ్డి, పట్వారి అరవిందరావు, అర్చకులు మధుసూదనాచారి రమేష్ రవి దాతను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి,శేషదాశ వంశస్తులు ధీరేంద్ర దాస్,ప్రసన్నాచారి, వెంకో బారావు, చంద్రశేఖరరావు,బాబురావు, మధుసూదన్ రెడ్డి,ఆలయ అర్చకులు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజ్‌లో సీటు సాధించిన తల్లి, తండ్రులు లేని విద్యార్థిని సన్మానించిన ఎస్పీ



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 22(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ వంశీకృష్ణకి చిన్నప్పుడే ఏడు సంవత్సరాల వయస్సులో అమ్మా నాన్నలను కోల్పోయిన విద్యార్థి కల్వకుర్తి గవర్నమెంట్ స్కూల్‌లో చదువుకొని బంధువుల సహాయ సహకారాల తోటి నీట్ లో మంచి ర్యాంక్ సాధించి నాగర్ కర్నూల్ జిల్లా గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు పొందడం జరిగింది. అందుకుగాను సాయం సహకారాలు చేసిన వారికి అందర్నీ ప్రశంసించి స్టూడెంట్ అయిన షాద్నగర్ కి చెందిన వంశీకృష్ణని జిల్లా ఎస్పీ సన్మానించి నీ యొక్క జీవితంలో ఇంకా ఎన్నెన్నో ఎత్తుకు ఎదగాలని ప్రశంసించారు. ఇందులో కానిస్టేబుల్ రుక్కుద్దీన్ కూడా ఉన్నారు.





# ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో వాహనాలు వేలం

కల్వకుర్తి సెప్టెంబర్ 22 (జనం సాక్షి) : కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ నందు వాహన వేలం నిర్వహించారు. వాహ నాలను వేలం వేగా 16 వాహనాల ను ఆసక్తి కలిగిన అభ్యర్థులు పా ల్గొని కనుగోలు చేశారు. ఇట్టి వేలం ప్రక్రియ ద్వారా 2,21,000 రెండు లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు రాష్ట్ర ఖజానా కు జమ చేయ బడిందని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి, ఎస్ఐ వివేక్, సిబ్బంది జంగయ్య, నర్స, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన



మిడ్జిల్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి): జిల్లా ఎస్పీ డి జానకి ఆదేశాల మేరకు మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వల్లపు రావు పల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

# జిల్లా కేంద్రంలో నేడు ఆయుష్ మెడికల్ మెగా క్యాంప్

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(జనం సాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 23 న ధన్వంతరి జయంతి సంద ర్భంగా పదవ జాతీయ ఆయుష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఉచిత ఆయుష్ మెడికల్ మెగా హెల్త్ క్యాంప్ ఏరియా ఆసుపత్రి దగ్గర ఉదయం 9 నుంచి 1 గంటల వరకు నిర్వహిస్తు న్నట్లు డాక్టర్లు హరీష్ చక్ర, రఘుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్యాంప్‌లో ప్రజలకు వివిధ రకాల ఆయుష్ వైద్య సేవలు ఉచితంగా అందించబ డతాయని ఈ అవకాశాన్ని ప్రజలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని ఉపయోగించుకోండి : ఎంఇఒ

వీపనగండ్ల సెప్టెంబర్ 23 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలు నేడు డ్రాగన్ ఫ్రూట్ సాగులో మెలకువలు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నందున రైతులు వినియోగించు కోవాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులు డ్రాగన్ ఫ్రూట్ తోట సాగులో అధిక దిగుబడులు సాధించడానికి ప్రత్యేక వ్యవసాయ శాస్త్రవేత్తలు నేర్పించే పద్ధతులను రైతు నేస్తం ద్వారా సలహాలను పాటించాలని అన్నారు.



# ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే

- కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం - తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే



నంగునూరు సెప్టెంబరు 23(జనం సాక్షి)
బీ ఆర్ ఎస్ హయాంలో కే సీ ఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి స్వరాష్ట్రం సగర్వంగా నిలిచిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పాలనలో సర్వం గోరంగా తయారయిందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజు పల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు బీ ఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో అగ్రగామిగా నిలిపామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకు ంటున్నారని తెలిపారు. ఎప్పటికయినా ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే అని తెలిపారు. కే సీ ఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కే సీ ఆర్ దేనన్నారు. కే సీ ఆర్ నాయకత్వంలో సాధించుకున్న స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సగర్వంగా చెప్పుకున్న తెలంగాణ నేడు కాంగ్రెస్ హయాం లో సర్వ ఘోరంగా తయారయింద న్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిలో ప్రభాకర్, ఆహీగర్, ఇమామ్, హమీద్, జక్కిరెడ్డి జీవన్ రెడ్డి తదితరులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు ఇస్లావత్ విజేష్ నాయక్

వెల్దండ సెప్టెంబర్ 22 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీలకు, ఆదివాసులకు మధ్య జరుగుతున్న ఎస్టీ రిజర్వేషన్ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడికి తెలంగాణ గిరిజన సంఘాలన్నీ పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ పోలీస్ స్టేషన్‌లో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు ఇస్లావత్ విజేష్ నాయక్ జైరామ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, గోవర్ధన్ నాయక్, శ్రీను, రాహుల్, రఘును పోలీసులు అదుపులో తీసుకు న్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీలను మరియు ఆదివాసుల మధ్య చిచ్చుపెట్టి కొంతమంది తమ స్వార్థ రాజకీయాల కోసం అమాయక గిరిజనుల మధ్య వైరం పెంచుతున్నారని, తమకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దాదాపు 25 సంవత్సరాల పాటు అనేక నష్టాలు జరిగి 1976లో ఏరియా రిమూవల్ యాక్ట్ ప్రకారం రాజ్యాంగబద్ధంగా ఎస్టిలో చేర్చారని అది తెలియక కొంతమంది అమాయకులైన ఆదివాసి మిత్రులను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఇకనైనా వారు ఆ తీరును మార్చుకొని నిజ నిజాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. వివాదాన్ని ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ ప్రభుత్వాన్ని కూలగొడతామని హెచ్చరించారు.



# ఇంటిగ్రేటెడ్ స్కూల్ రహదారి పరిశీలించిన అధికారులు

- త్వరలో సీఎం షెడ్యూల్ ఖరారయ్యే అవకాశం

మక్తల్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి)
మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు స్థలం ఇప్పటికే ఖరారు కాగా రహదారి ని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సోమవారం పరిశీలించారు. అతి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభం కానుందని, త్వరలోనే షెడ్యూల్ ఖరారయ్యే అవకాశం ఉందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారని అన్నారు. వేలాది మంది విద్యార్థులు ఒకేచోట చదువుకునేలా సీఎం రేవంత్ ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సతీష్ కుమార్, రాఘవేందర్ రెడ్డి, నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, ఏ రవికుమార్ పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ మీద చర్యలు తీసుకోవాలి

తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

వెల్దండ సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :
వెల్దండ మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో డాక్టర్ సరిగ్గా చూడక పోవడం వల్ల చాలా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసి తహసిల్దార్ వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పేరుకే పెద్ద మం డలం కానీ హాస్పిటల్‌లో డాక్టర్లు రోగులు వచ్చిన పట్టించుకోవడం లేదు కనీసం టెంపరేచర్ కూడా చెక్ చేయకుండా మందులు రాస్తున్నారు. పేద ప్రజల కోసం గవర్నమెంట్ హాస్పిటల్ వున్నవి అక్కడ కూడా సరిగ్గా చూడలేకపోతున్నారు అని వారు మాట్లాడారు. వెంటనే అధికారులు డాక్టర్లపై చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ ఎంపిటిసి నిరంజన్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,మాజీ ఎంపిటిసి లింగం, యువ నాయకులు పోలే అశోక్, గండికోట రాజు, ప్రవీణ్, రవి,రఘు, జగన్,దాసు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిహెచ్ఎంసి అధికారులతో ఎమ్మెల్యే గూడెం సమీక్ష



పటాన్చెరు సెప్టెంబర్ 22 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలోని చెరువుల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 29న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకీ చెరువు, తిమ్మక్క చెరువు, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం, తదితర చెరువుల కట్టలపై పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయడంతో పాటు విద్యుత్ లైట్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువుల్లో బతుకమ్మలను విడిచే సమయంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీ-సాగ యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం





నర్సాపూర్, సెప్టెంబర్ 22 (జనం సాక్షి): నర్సాపూర్ బీ వీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జపాన్ దేశానికి చెందిన సాగ విశ్వవిద్యాలయం మధ్య సోమవారం ప్రతిష్ఠాత్మక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే వివరాలు తెలియజేశారు. జపాన్ నుండి సాగ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ డా. యుకియో నాగనో, డా. అకిహిరో సుజుకి (డీన్, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. విద్యార్థులు జపాన్‌లో ఇంటర్న్‌షిప్స్, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉన్నత విద్య, పరిశోధన, ఉపాధి అవకాశాలను పొందగలరని వారు తెలిపారు. పవర్, ఇంధనం, వ్యవసాయం, ప్లాంట్ టెక్నాలజీ, ఐటీ, పర్యావరణం, మేనేజ్‌మెంట్ సైన్సెస్, బయో ఇన్ఫర్మాటిక్స్, డేటా సైన్స్, బయో సైన్సెస్ వంటి రంగాల్లో విద్య, పరిశోధన సహకారానికి ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి. రాజు మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉన్నత విద్య, అంతర్జాతీయ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. అనంతరం డా. అకిహిరో సుజుకి, కె.వి. విష్ణురాజు ఇద్దరూ ఎంఒయు పత్రాలపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే ఫారిన్ లాంగ్వేజెస్ సెంటర్ ఆవిష్కరణ జరగ్గా, విద్యార్థులకు విదేశీ భాషా శిక్షణతో పాటు ఉన్నత విద్య, పరిశోధన, అంతర్జాతీయ వృత్తి అవకాశాలకు మార్గం సుగమమవుతుందని నిర్వాహకులు వివరించారు. కళాశాల విద్యార్థులు అందించిన భారతీయ శాస్త్రీయ నృత్యం, జపాన్ సంప్రదాయ నృత్యం, జపనీస్ పాటలతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, డా. ఏ. రమేష్, పరుచూరి సతీష్ చంద్ర, డా. రాజు ఏల్ల, రవి కిరణ్, కె. ప్రణీత, జపనీస్ భాష ఉపాధ్యాయురాలు లవీనా అరోరా, ఫ్యాకల్టీ సభ్యులు, డీన్స్, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ బాపిరాజు, సురేష్, పాల్గొన్నారు.

## రోడ్డుపై ప్రమాదకర గుంత

మొగుడంపల్లి, సెప్టెంబర్ 22(జనం సాక్షి):
మొగుడంపల్లి నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. కర్ణాటక సరిహద్దు ప్రాంతం ఉండడం వలన చించోలికి వాహనాలు ఎక్కువ సంఖ్యలో వెళ్తుంటాయి. గౌసాబాద్ రహదారి కల్వర్టు దగ్గర పెద్ద గుంత ఏర్పడింది.గుంత కనిపించేలా అందులో చిన్న కట్టెను పెట్టారు. దీంతో రాత్రి వేళల్లో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు తెలియక కట్టెను ఢీకొని ప్రమాదాల బారిన పడే అవకాశముంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంత పూడ్చి వాహనదారుల ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# భక్తి, శ్రద్ధలతో తొమ్మిది రోజుల ఉత్సవాలు



– జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, సెప్టెంబర్ 22 (జనం సాక్షి)
మహిళలందరూ బతుకమ్మను ఆడి, పాడి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక సాంప్రదాయ ఉత్సవం బతుకమ్మ పండుగను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. మొదటి రోజు ఉత్సవాలను రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమా హారతి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ విభాగాల మహిళా అధికారులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడారు. కలెక్టర్ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి ఐనెస్, పిడి ఐసిడిఎస్ లలితకుమారి, రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ, కలెక్టరేట్‌లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమా లన్ని ప్రతిరోజూ కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

మహమ్మదాబాద్, సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :
మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో దొంగతనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ క్రైమ్, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా జరగాలని పేర్కొన్నారు. వెంట అదనపు ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ శేఖర్ రెడ్డి ఉన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

సదాశివపేట సెప్టెంబర్ 22 (జనం సాక్షి)
పట్టణానికి చెందిన వికాస్ (28),కులం కోమటి, ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య ప్రంజలి తెలిపిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 20వ తేదీ ఉదయం 10.45 గంటల సమయంలో వికాస్ తన నివాసంలో టాయిలెట్ శుభ్రం చేయడానికి ఉపయోగించే యాసిడ్ తాగాడు. వెంటనే వాంతులు చేయడంతో కుటుంబ సభ్యులు గమనించి, పట్టణంలోని మాతృశ్రీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మృతుడు సెప్టెంబర్ 22న తెల్లవారుజామున 1.20 గంటల సమయంలో మృతిచెందాడు. ఆర్థిక ఇబ్బం దులు అధికమై ఒత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడ్డారని భార్య ప్రంజలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల అందజేత

కొండాపూర్ సెప్టెంబర్ 22 (జనం సాక్షి)
మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారుల కు రూ. 11లక్షల 74వేలను సీఎంఆర్ఎఫ్, చెక్కులను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సహకారంతో అందించారు. చదం ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసీ నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ లు వెంకటేశం గౌడ్, నర్సింలు, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలి

ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్" గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డు లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలన్నారు. సర్కిల్ పరిదిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, లాంగ్ పెండింగ్ కేసులను, ఎన్.బి.డబ్ల్యూ లను ఎక్జిక్యూట్ చేయాలని ఎస్పీ తెలిపారు. సర్కిల్ కార్యాలయ, రికార్డుల మెయింటనెన్స్ ఇన్వెస్టిగేషన్ తీరు బాగుందని, ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీలలో ఎస్పి వెంబడి సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, సిసి విజయ్ పవార్‌లు ఉన్నారు.

## డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ మెడికల్ క్యాంపు

**వీపనగండ్ల, సెప్టెంబర్ 23 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మెడికల్ నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ ఆసిఫ్ ఆర్థోపెడిక్ తో బాధపడుతున్న రోగులను పరీక్షించి పలు సలహాలు సూచనలు చేశారు. 93 మంది అవుట్ పేషెంట్లను పరీక్షించి, 28 మందికి ఆర్థోపెడిక్ చికిత్స అవసరం ఉన్నందున రిఫరల్ ఆసుపత్రికి సిఫార్సు చేసి పంపించడం జరిగింది. మిగతా వారికి తగిన మందులు పంపిణీ చేసి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, ఏఎన్ఎం రామచంద్రమ్మ, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో క్రాప్ బుకింగ్‌ను వంద శాతం పూర్తి చేయాలి

**పత్తి కొనుగోళ్ల కు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22(జనం సాక్షి):**
జిల్లాలో క్రాప్ బుకింగ్ ను వంద శాతం పూర్తి చేసి, పత్తి కొనుగోళ్లకు సంబంధించి కొత్తగా ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ,మార్కెటింగ్, హార్టికల్చర్ శాఖల అధికారుల సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సారి పత్తి కొనుగోళ్ల కు సంబంధించి సీ సీఐ తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ ఏఈవోలదే అన్నారు. కొత్త యాప్ విధానాన్ని అమలు చేయడం ద్వారా మిల్లుల వద్ద పత్తి రైతులు నిరీక్షించే పరిస్థితి ఉండదని కలెక్టర్ తెలిపారు. గతంలో మిల్లర్లు ఎల్ 1, ఎల్ 2 ప్రకారం పత్తిని కొనుగోలు చేసే వారని, ఈ సారి ఆ విధానాన్ని రద్దు చేసి అన్ని మిల్లులలో పత్తి కొనుగోలు చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవని కలెక్టర్ చెప్పారు. ఈ సారి కౌలు రైతులు కూడా విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. అయితే కపాస్ కిసాన్ యాప్‌లో రైతులు స్లాట్ బుక్ చేసుకుంటే వారం రోజుల లోపు ఎప్పుడైనా పత్తిని మిల్లులకు తీసుకెళ్ళి విక్రయించుకోవచ్చని ఆమె తెలిపారు. జిల్లాలో గతేడాది పత్తి సాగు, ఈ సారి సాగు వివరాలు, అలాగే వరిసాగు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ఆయిల్‌పాం సాగుపై విస్తృత ప్రచారం అవసరం**
జిల్లాలో ఆయిల్ ఫాం సాగు గురించి రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ పాం సాగు విస్తీర్ణం పెంచేలా వ్యవసాయ,హార్టికల్చర్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ ఫాం సాగును పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు. జిల్లాలో ఆయిల్ ఫాం సాగు జరుగుతున్న మక్తల్, మరికల్, మాగనూరు మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ వరి, పత్తి సాగు, దిగుబడి, కపాస్ కిసాన్ యాప్, క్రాప్ బుకింగ్ గురించి క్లుప్తంగా వివరించారు. డీఎస్పీ నల్లపు లింగయ్య పత్తి కొనుగోళ్ల విషయంలో గతేదాది జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకునేలా సంబంధిత ఎస్. ఐ లకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నారాయణపేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, సీపీ వో యోగానంద్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని బాలమణి, ఆర్టీవో మేఘా గాంధీ, డీ ఎస్ వో బాల్ రాజ్, సీసీఐ స్టేట్ జనరల్ మేనేజర్ ప్రజక్తా, సీసీఐ అధికారులు, జిల్లాలోని అన్ని మండలాల ఏవోలు, ఏఈవో లు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దంచికొట్టిన వాన

**- కొత్త చెరువు నుంచి ఊర చెరువుకు నీరు చేరే కాలువ లోతు లేకపోవడంతో ఇండ్లలోకి వచ్చిన వర్షపు నీళ్లు**
**- నీటిలో కొట్టుకుపోతున్న బైకును తాడు సహాయంతో బయటకి లాగిన గ్రామస్తులు**


నీటిలో నుంచి బైకు లాగుతున్న గ్రామస్తులు

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 22 (జనంసాక్షి) :**
మహమ్మదాబాద్ మండలంలో సోమవారం మధ్య రాత్రి దంచి కొట్టిన వర్షం ఉరుములు,మెరుపులు, గాలివానలతో తీవ్ర స్థాయిలో దంచి కొట్టింది.మధ్యరాత్రి 1గంటలకు ప్రారంభమైన ఈ వర్షం గంటల తరబడి కురిసిన వానతో ప్రాంతమంతా జలపాతం లా మారింది.గాలి వేగం అధికంగా ఉండటంతో చెట్లు,దూరం కనబడకుండా పోయాయి.రహదారులపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.భారీ వర్షం కారణంగా రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు ప్రయాణం కొనసాగించడంలో ఇబ్బందిగ మారింది. మళ్లీ కుండపోత వర్షం కురిసింది. దీంతో మండల పరిధిలోని చెరువులు, వాగులు పొంగిపొర్లాయి. ముఖ్యంగా గాదిర్యాల్ గ్రామానికి దగ్గరలో ఉన్న ఊర చెరువు పెద్ద ఎత్తున అలుగులు పారింది. ఈసమయంలో ఆసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన,చావుల గోపాల్ అత్తగారింటి నుండి మహబూబ్ నగర్ బైక్‌పై ప్రయాణిస్తుండగా,బలమైన ప్రవాహానికి కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడింది.అదృష్టవశాత్తూ అక్కడే ఉన్న గ్రామస్తులు గమనించి నీటిలో కొట్టుకుపోతున్న బైకును తాడు సహాయంతో బయటికి లాగారు. ఊర చెరువుకు ప్రవహించే కాలువ లోతుగా లేకపోవడంతో ఇండ్లలకు చేరిన వర్షపు నీళ్లు చేరడంతో ఇంట్లో ఉన్న పిల్లలు ఇంటి యజమానులకు ఇబ్బందిగా మారింది. అధికారులకువిషయం తెలుపగా ఆర్ఐ హైమద్ పంచాయతీ కార్యదర్శి హాజీ నీరు చేరిన ఇంటి యజమాని యజమానులను అడిగి తెలుసుకున్నారు.నీరు ప్రవహించిన ఇండ్లను ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు.అనంతరం ఇలాంటి పేదవారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని స్థానికులు కోరారు.


2ఇంట్లో కొచ్చిన నీటిలో ఉన్న తల్లి పిల్లలు